క్లుప్తంగా

16న నెల్లిపూడిలో గడప గడపకు

గంగవరం : నెల్లిపూడి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 2గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది హాజరుకావాలన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన విజయవంతం చేయాలి : గంగవరం మండలంలో సోమవారం జరిగే ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటన విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జి సీహెచ్.రఘునాథ్ తెలిపారు. నెల్లిపూడి సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొంటారని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి అధికారులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు హాజరు కావాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

చింతపల్లిరూరల్: ఇంటర్ పాసైన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాత్రుడు శనివారం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం నుంచి గురువారం వరకు బీఏ, బీకామ్, బీఎస్సీ గ్రూపుల్లో జాయిన్ అవుదామనుకున్న విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు ఫోటోలతో డిగ్రీ కళాశాలను సందర్శించాలని, ఎటువంటి సందేహాలు ఉన్న 7670878983, 7569740701 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు

జి.మాడుగుల: మండలంలో జి.మాడుగుల పంచాయతీ నేరేడువలస–గొందూరు గ్రామాల మధ్య ఉపాధి హామీ పథకం రోడ్డు నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ కిముడు రాంబాబు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య ఇంటర్నల్ రోడ్డు సదుపాయం ఏర్పడుతుందని స్థానికులు చెప్పారు. సచివాలయ కన్వీనర్ అడపా బాబూరావు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎంఈవోకు వినతి



ఎంఈవో భారతిరత్నంనకు వినతిపత్రం ఇస్తున్న విద్యా వలంటీర్లు

అరకులోయ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాతృభాష విద్య వలంటీర్లు శనివారం ఎంఈవో భారతిరత్నంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాతృభాష విద్యా వలంటీర్ల సంఘం నాయకుడు నాగేంద్ర మాట్లాడుతూ మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వలంటీర్లకు రెన్యూవల్ చేసి యధావిధిగా కొనసాగించాలన్నారు.సక్రమంగా వేతనాలు అందజేయాలని కోరారు. నాగేశ్వరరావు, ఆనంద్, తాతబాబు, రమేష్, శ్యామ్, జోషి, చంటిబాబు, వెంకటరావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు

చింతపల్లి రూరల్: తాగునీటి బోర్లను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు అన్నారు. మండలంలో అంజలి శనివారం పంచాయతీ కొత్తమాడెం బంధ, కిటుముల పంచాయతీ బద్దెమెట్ట, జాజులపాలెంలో అరకు ఎంపీ నిధులతో బోర్ల నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు.ఆయన మాట్లాడుతూ అరకు ఎంపీ గొడ్డేటి మాధవి గ్రామాల్లో తాగునీటి సమస్యకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు.ఇందులో భాగంగా గ్రామాల్లో బోర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం శుభపరిణామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అరకు ఎంపీ మాధవికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ పెట్ల రాజుబాబు, ఎంపీటీసీ వనుము పద్మ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం



రణంకోటలో గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



భీముడుపాకలులో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

హుకుంపేట: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అత్యంత మారుమూల దుర్గం పంచాయతీ రణంకోట, అల్లంపుట్టు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామస్తులు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 155 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అరుకు నియోజకవర్గంలో శివారు గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నాయన్నారు. కొద్ది రోజుల్లో పలు గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో తాగునీటి కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్.ధర్మయ్యదొర, సర్పంచ్ రవణమ్మ, ఎంపీటీసీ కిల్లో మీనా, నాయకులు వెంకట్, చందన పాత్రుడు, సాంబ, సుబ్బారావు, సింహాచలం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో కొత్త శకానికి నాంది

అడ్డతీగల: అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోని రాష్ట్ర ప్రభుత్వం కొత్త శకానికి నాంది పలికిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. అడ్డతీగల మండలం భీముడుపాకలులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 80 గృహాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యక్తిగతంగా ఎవరెవరికి ఎంత మేరకు లబ్ధి చేకూరిన వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యారంగంలో మౌలిక వసతులు మెరుగుపరిచి విద్యా ప్రమాణాలను పెంచిందన్నారు. పాఠశాలల్లో సౌకర్యాలు అందుబాటులోనికి తీసుకొచ్చిందన్నారు. ఎన్నడూలేని రీతిలో ఆస్పత్రుల్లో వైద్యుల నియామకాలు ఇతర సిబ్బందిని విస్తృతంగా నియమించి వైద్య సేవలు పెంచినట్టు తెలిపారు. గిరిజనులు ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న కొండ పోడు భూములకు చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో హక్కు పత్రాలు జారీ చేశారన్నారు. ప్రతి పేద వాడు తలెత్తుకుని జీవించేలా వారిలో జీవన ప్రమాణాలు పెంచడానికి అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావాలని ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, భీముడుపాకలు సర్పంచ్ కోసూరి రామిరెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చకచకా పనులు



ప్రారంభానికి సిద్ధమవుతున్న కిముడుపల్లి సచివాలయ భవనం

- గ్రామ సచివాలయ భవనం ప్రారంభానికి సిద్ధం
- కిముడుపల్లి భవనం పూర్తి.
- గోమంగి, బొండాపల్లి భవనాలు 95 శాతం పనులు పూర్తి
- శరవేగంగా పనులు
- ఆనందంలో గిరిజనులు

పెదబయలు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన గ్రామ సచివాలయం వ్యవస్థ ప్రజలకు ఎంతో మేలు చేస్తోంది. దీని ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గ్రామ సచివాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం మండలానికి 16 గ్రామ సచివాలయాలకు భవనాలు మంజూరు చేసింది. చాలా ప్రాంతాల్లో భవనాలు పూర్తి కాగా, మరికొన్ని చోట్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కిముడుపల్లి గ్రామ సచివాలయ భవనం పూర్తయి, ప్రారంభానికి సిద్ధంగా ఉంది. బొండాపల్లి, గోమంగి సచివాలయ భవనాలు 95 శాతం పనులు పూర్తయ్యాయి. అడుగులపుట్టు, గంపరాయి, పడ్రెడ, లింగేటి, పెదకోడాపల్లి, అరడకోట, సీకరి, పనులు పూర్తయ్యాయి. మిగిలిన భవనాలు ఒకటో శ్లాబ్ వివిధ దశల్లో ఉంది. గతేడాది వరకు రోడ్డు లేని కారణంగా ప్రారంభం కాని ఇంజరి, జామిగుడ, గిన్నెలకోట గ్రామ సచివాలయాల పనులు ప్రారంభించినట్టు తెలిపారు. గ్రామ సచివాలయాల భవనాలు పూర్తయితే ప్రజలకు మరింతగా సంక్షేమ కార్యక్రమాలు చేరువకానుంది. భవనాలు పూర్తి దశలో వస్తుండడంతో మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో సేవలు



గ్రామ సచివాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది. ఇప్పటికే మండలంలోని కిముడుపల్లి సచివాలయం భవనం పనులు పూర్తయ్యాయి. ఈ వారంలోనే ప్రారంభించాం. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంతో రూపుదాల్చిన గ్రామ సచివాలయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందుతున్నాయి. మిగిలిన చోట్ల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– కొర్రా శోభారాణి,
సర్పంచ్ కిముడుపల్లి పంచాయతీ

వేగవంతంగా పనులు



మండలంలోని కిముడుపల్లి భవనం పూర్తియింది. ఈ నెలలో ప్రారంభిస్తాం. మిగిలిన గోమంగి, బొండాపల్లి ప్రాంతాల్లో భవనాలు ఫెన్సింగ్‌పనులు పూర్తి చేయాల్సి ఉంది. మరో రెండు నెలల్లో మూడు భవనాలు అందుబాటులో తీసుకొస్తాం. ఈ మేరకు పెండింగ్ పనులు పూర్తి చేస్తాం.రెండో శ్లాబు పనులు పూర్తయిన వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తాం. పనులు జరిగిన ప్రాప్తికి బిల్లులు చెల్లించాం.

– ఎల్.పూర్ణయ్య,
ఎండీపీవో, పెదబయలు మండలం

మరింత సురక్షిత ప్రయాణం



అరకులోయలోని వంతెన ముందు భాగంలో రేడియం స్టిక్కర్లతో ఏర్పాటుచేసిన డ్రమ్ములు



అంత్రిగుడలో మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు, డ్రమ్ము ఏర్పాటు చేసిన పోలీసులు

- ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు
- రహదారులపై రేడియం స్టిక్కర్లతో డ్రమ్ముల ఏర్పాటు

అరకులోయటౌన్: ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై స్పీడు స్టాపర్లు ఏర్పాటుచేస్తోంది. డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లను అతికించారు. అరకులోయ ఎస్ఐ ఆర్.సంతోష్ మాట్లడుతూ అతివేగంతో వచ్చే వాహనాల

అదుపు చేయడంతోపాటు ప్రమాదాల నివారణకు ఉపయోగపడేందుకు వీటిని ఏర్పాటు చేశామన్నారు. విశాఖ–అరకు ప్రధాన రహదారిలోని ఎన్టీఆర్ విగ్రహం–అల్లూరి సీతారామరాజు స్కూల్ మధ్యలో ఉన్న వంతెన వద్ద రెండు డ్రమ్ములు, సినీమా హాల్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

డుంబ్రిగుడ: మండలంలోని అరకు–పాడేరు ప్రధాన రోడ్డు మార్గంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎస్ఐ సంతోష్‌కుమార్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా ప్రధాన రహదారులు, ఘాట్ రోడ్డులో హెచ్చరిక బోర్డులతో పాటు రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములను ఏర్పాటుచేశామన్నారు. వాహనచోదకులు అతివేగంగా ప్రయాణించవద్దన్నారు.

గంగవరం: గంగవరం– అడ్డతీగల , గంగవరం–గోకవరం, గంగవరం– రంపచోడవరం రూట్లలో భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు అతి వేగంగా నడుపుతున్నారని దీని కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని వీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ అక్కమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.బాబి, గిరిజన నాయకులు కే. సిద్దు వెంకటరమణ తదితరులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

జాతీయ రహదారి నిర్మాణానికి వినియోగించే టిప్పర్లు, లోడ్ లారీల డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడుపుతుండడం వల్లే బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంగవరంలో రహదారి విస్తరణ చేయడంతో వాహన చోదకులు ద్విచక్ర వాహనదారులు నిలకడలేకుండా వాహనాలను నడుపుతున్నారని దీనిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక గిరిజన నాయకులు డిమాండ్‌చేస్తున్నారు. లోడు లారీలు టిప్పర్లు మితిమీరిన వేగంతో వెళ్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తాడ, ప్రాంతాల్లో వేగ నియంత్రణకు డ్రమ్ములు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ట్రాఫిక్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీ దృష్టికి సమస్యలు

కొయ్యూరు: పాడేరు నియోజకవర్గంలో కొయ్యూరు, గూడెంకొత్తవీధి, చింతపల్లి, పాడేరు మండలాలకు చెందిన పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శనివారం అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ మాధవి పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుతీరుపై ఆరా తీశారు. ఎంపీ మాధవిని కలిసిన వారిలో దేవాపురం, వంట్లమామిడి, ఐనాడ, జర్రెల, వంచుల, సలుగు పంచాయతీల సర్పంచ్‌లు కె.పరమేశ్వరి, పాంగి రాంబాబు, ఈశ్వరరావు, నాగరాజు, రాజశ్వరరావు, అప్పలకొండ, ఐనాడ, కొయ్యూరు, దామనాపల్లి ఎంపీటీసీలు ఎర్రయమ్మ, మల్లికార్జున్, భీమారావు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు సందీప్, మాజీ సర్పంచ్ దేముడు, కన్వీనర్లు కృష్ణ, నర్సింహ, సత్యారావు, శేఖర్, గంగరాజు, పొట్టయ్య పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అనకాపల్లిటౌన్: గవరపాలెం అమ్మవారి ఆలయం వద్ద ఆదిబాబు అమావాస్య యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి శుక్రవారం ఘనంగా అమావాస్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా నవరాత్రులను పురస్కరించుకుని నూకాంబిక అమ్మవారికి అమావాస్య పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కంభంపాటి భాను దంపతులు బూరెలు, వడలు, పులిహోర, పరమాన్నం, అరిసెలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించినట్టు ఆయన చెప్పారు. అమ్మవారికి ఉపారం పెట్టిన అనంతరం దాతల సహకారంతో మధ్యాహ్నం 1200 మందికి అన్నసమారాధన నిర్వహించారు.

మురిసిన పర్యాటకం


- మన్యానికి భారీగా తరలివస్తున్న పర్యాటకులు
- దసరా, వారంతపు సెలవులు కావడంతో సందడి



వంజంగి హిల్స్‌లో జాతీయజెండా కర్ర వద్ద మంచులో సందడి చేస్తున్న పర్యాటకులు



డముకు వ్యూ పాయింట్ వద్ద ప్రకృతి అందాలను తిలకిస్తున్న సందర్శకులు



జెండాకొండపై సందడి చేస్తున్న పర్యాటకులు

సాక్షి, పాడేరు: జిల్లాలో పర్యాటక ప్రాంతాలు సందర్శకులు రాకతో కళకళలాడుతున్నాయి. దసరా సెలవులు, వారంతపు రోజులు కావడంతో సందడి నెలకొంది. అరకు రైలుతోపాటు రోడ్డు మార్గంలోను పర్యాటకులు మన్యానికి భారీగా తరలివచ్చారు. వంజంగి హిల్స్‌కు భారీగా సందర్శకులు రావడంతో సందడి నెలకొంది. వేకువజామునే కొండమీదకు చేరుకున్నారు. సూర్యోదయం, మంచు అందాలను ఉదయం 10 గంటల వరకు తిలకించారు. జాతీయజెండా కర్ర వద్ద సందడి చేశారు.

హుకుంపేట: రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన శిఖరంగా గుర్తింపు పొంది పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సీతమ్మపర్వతంపై శనివారం పర్యాటకులు సందడి చేశారు. రెండవ శనివారం సెలవు కావడంతో భారీగా తరలివచ్చారు. ఓలుబెడ్డా గ్రామం వరకు వాహనాల్లో చేరుకుని అక్కడి నుంచి కాలినడకన కొండపైకి చేరుకున్నారు. కొండపై థింసా రాళ్లు, తేనెపట్టు గుహలను తిలకించారు.

అనంతగిరి : అనంతగిరి మండలం డముకు వ్యూపాయింట్ వద్ద ప్రకృతి అందాలను తిలకించేందుకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. అందాల మలుపులు, సూర్యోదయ అందాలు, తాటిపూడి జలాశయ దృశ్యాలను తిలకించారు. అరకు– విశాఖ ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది.

అనంతగిరిలోని బొర్రాగుహలను శనివారం 1700 మంది సందర్శించారు. రూ.1.70లక్షలు ఆదాయం వచ్చినట్టు బొర్రా టూరిజం మేనేజర్ గౌరీ శంకర్ తెలిపారు.

తాగునీటి పథకానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కళావతి

అరకులోయ రూరల్: మండలంలో లోతేరు పంచాయతీ సిరోసుగూడ గ్రామంలో సర్పంచ్ కళావతి ఆధ్వర్యంలో రక్షిత తాగునీటి పథకం నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన పనులు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరోసుగూడ గ్రామంలో సుమారు 100 గడపలున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు పాలకులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో తాగునీటి సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు రాములమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నొబో, శ్రీరాం, వెంకట్, నగేష్ పాల్గొన్నారు.

హైందవ ధర్మంపై విస్తృత ప్రచారం



యాత్ర నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ నాయకులు, భక్తులు

జి.మాడుగుల: స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి పురవీధుల్లో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో భక్తులు శౌర్యజాగరణయాత్ర శనివారం నిర్వహించారు. మండలంలో 20 గ్రామాల నుంచి 780 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ యాత్ర హనుమాన్ జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా హైందవ ధర్మ పరిరక్షణపై చేస్తున్నట్టు పలువురు చెప్పారు. ధర్మప్రచార ప్రముఖ్ రీమెలి అప్పలరాజు, జిల్లా కార్యదర్శి కూడా రామకృష్ణ పరమహంస, జిల్లా భజరంగదళ్ ప్రముఖ్‌లు కె.వెంకటరమణ, అప్పలనాయుడు, కె.గణపతి, జి.మత్స్యరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో శౌర్య జాగరణ యాత్రను శనివారం నిర్వహించారు. విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షుడు రామ్మూర్తి మాట్లాడుతూ హైందవ ధర్మంపై గిరిజనులకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. మాజీ ఎంపీటీసీ కాంతమ్మ, సింహాచలం, లక్ష్మీనారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుడి నిజాయితీ



దూబి సోమికి డబ్బులు అందజేస్తున్న సతీష్

మోతుగూడెం: మోతుగూడెం ఏపీ జెన్‌కో జల విద్యుత్ కేంద్రంలో పాసి సతీష్ (రాజా) కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం లక్ష్మి గణపతి దేవాలయం రహదారిలో వెళ్తుండగా, అతనికి కొంత రూ. 14వేలు నగదు కనబడింది. ఆ నగదు తీసుకొని వివరాలు సేకరించి దొరికిన నగదు తోటి కార్మికురాలు ధూబి సోమిదిగా గుర్తించాడు. దొరికిన డబ్బులు ఆమె ఇంటికి వెళ్లి అందజేసి మానవత్వం చాటుకున్నాడు. ధూబి సోమి విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికురాలుగా పనిచేస్తుంది. నెల రోజులు కష్టపడి పనిచేసి వచ్చిన జీతంతో ఇల్లు గడుస్తుందని గంపెడాశలతో ఉన్న ఆమె తీరా చూస్తే నెల జీతం డబ్బులు ఎక్కడో పడిపోయాయని రెండు రోజుల నుంచి తిండి తిప్పలు లేక బాధపడుతూ ఉంది. నెల రోజులు కష్టపడి పనిచేసిన డబ్బులు తిరిగి ఆమెకు దక్కగానే ఆనందం వ్యక్తం చేసింది. తను నెల జీతం డబ్బులు అందించిన పాసి సతీష్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే తోటి కార్మికులు, గ్రామస్తులు సతీష్‌ను అభినందించారు.

రోడ్డు పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ నరసింగరావు

సాక్షి, పాడేరు: గబ్బంగి పంచాయతీలోని పనసపల్లి గ్రామానికి రూ.19.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగ జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ తమర్బ నరసింగరావు శనివారం భూమిపూజ చేశారు.గడపగడపకు మన ప్రభుత్వంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పనసపల్లి గ్రామాన్ని సందర్శించిన సమయంలో గిరిజనులు రోడ్డు సమస్యను తీసుకువచ్చారు.ఈ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రూ.19.50లక్షల నిధులు మంజూరు చేసారు.రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, ఎంపీటీసీ సన్యాసిదొర,సర్పంచ్‌లు నీలకంఠం,వనుగు బసవన్నదొర,గబ్బాడి చిట్టిబాబు,వంతాల సీతమ్మ, వంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం



రంపచోడవరంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నేతలు

రంపచోడవరం: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం రంపచోడవరం సమీపంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ప్రశాతం జీవనం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు.